ప్రజాశక్తి

శుక్రవారం 16 ఆగష్టు 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

వీరోచితమైన పోరాటాలతోనే స్వాతంత్ర్య ఫలాలు

- ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం..
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మహానుభావుల త్యాగం, విరోచితమైన పోరాటాల కషి ఫలితంగానే స్వాతంత్ర్య ఫలాలు అందుకున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బాపట్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముస్తాబు చేసిన పోలీస్ కవాతు మైదానం త్రివర్ణ పతాకాలు, ప్రేక్షకులతో నిండిపోయింది. స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసులు నిర్వహించిన కవాతును ఆయన పరిశీలించారు. పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో మంత్రి, పార్లమెంటు సభ్యులు తెన్నేటి కష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, బాపట్ల, చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, ఎం మాలకొండయ్య కలిసి ప్రాంగణంలో పర్యటించారు. అనంతరం స్వాతంత్ర్య ఉద్యమంలో అసువులు బాసిన సమరయోధుల కుటుంబాల వారిని మంత్రి ఘనంగా సత్కరించారు. ఇది ప్రజాప్రభుత్వం కాబట్టి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ఖచ్చితంగా నెరవేరుస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టగానే నెరవేర్చారని చెప్పారు. ప్రజల ఆస్తులను కాపాడటానికి ప్రభుత్వం తక్షణమే పలు నిర్ణయాలను తీసుకుందన్నారు. ప్రజలను భయపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ▶ 2లో

జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటి

అభివృద్ధి, సంక్షేమం.. రెండు కళ్లు..

- జిల్లా అభివృద్ధిలో భాగస్వాములవుదాం
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డిబివి స్వామి
- అట్టహాసంగా 'స్వాతంత్ర్య' వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం పనిచేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ, సచివాలయాలు, గ్రామ వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో మంత్రి డిబివి స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకలకు హాజరైన ప్రజలను ఉద్దేశించి మంత్రి డిబివి స్వామి మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల స్ఫూర్తితో స్వాతంత్ర్యం వచ్చిందని, వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించటానికి, సమర్ధవంతమైన పాలన అందించటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించి అభివృద్ధి చేయటానికి ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలో సంవత్సరానికి రూ.50 కోట్లు మంజూరు చేసిన ప్రధాని, ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు ▶ 2లో

జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి స్వామి

మాట్లాడుతున్న హనీఫ్

వెలిగొండ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

- పూర్తయిన మొదటి సొరంగం ద్వారా నీటిని విడుదల చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూర్తయిన మొదటి సొరంగం ▶ 2లో

మాట్లాడుతున్న వై.వెంకటేశ్వరరావు

ప్రజల హృదయాల్లో 'నరసింహాం'

- ఆయన సేవలు చిరస్మరణీయం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుడ్లూరు

నూతలపాటి నరసింహం పేద వర్గాల కోసం నిరంతరం సేవలందించి ప్రజల హదయాల్లో చిరస్మరణీయులుగా చెరగని ముద్ర వేసుకున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గుడ్లూరు మండలం, చేవూరులో నూతలపాటి నరసింహం సంస్మరణ సభ బి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం జరిగింది. సభలో వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నూతలపాటి నరసింహం జీవించినంతకాలం ఆదర్శవంతంగా ఉన్నారన్నారు. నరసింహం త్యాగఫలితంగా చేవూరు గ్రామం అభివద్ధి చెందడమే కాక ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో గుర్తింపు పొందారన్నారు. అభ్యుదయ భావాల బాటలో కుటుంబసభ్యులందరినీ నడిపించడం ఆయనకే సాధ్యమైందన్నారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పంపిన సందేశాలను మధుసూదన్‌రావు చదివి ▶ 2లో

www.kimshospitals.com

KIMS | INSTITUTE OF VASCULAR SCIENCES

మీరు ఈ సమస్యలతో బాధపడుతున్నారా?



13 సంవత్సరాల అపారా అనుభవము కలిగిన బృందం

డా. నరేంద్రనాద్ మేడా వారి వైద్య బృందం నుండి

డా॥ బి.విశాల్

MBBS,DNB,M.Ch (Vascular Surgery.MMC, Chennai) Consultant Vascular & Endovascular Surgeon

తేది : 18-08-2024 ఆదివారం

కిమ్స్ హాస్పిటల్స్ నార్త్ బైపాస్ రోడ్, ఒంగోలు

ఉ॥10గం॥ నుండి సా॥ 4గం॥. వరకు అందుబాటులో ఉంటారు

వివరములకు: 08592-667788, 70958 78686

ప్రశంసాపత్రం అందుకుంటున్న జయప్రకాష్ నారాయణ్

శ్రీ ప్రతిభ సిఇఒకు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, సచివాలయాలు, గ్రామ వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల సిఇఒ నల్లూరి జయప్రకాష్ నారాయణ్‌కు ప్రశంసాపత్రం అందజేశారు. గత వారం శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాలలో సుమారు 1500 మంది విద్యార్థులతో 75 అడుగుల పొడవైన జాతీయ పతాకంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించటంతో ఈ ప్రశంసాపత్రం లభించింది. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం జరిగిన 78 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మంత్రి డిబివి స్వామి సిఇఒ నల్లూరి జయప్రకాష్ నారాయణ్‌కు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, జెసి ఆర్.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం.. రెండు కళ్లు..

(మొదటిపేజీ తరువాయి)

తెలియజేశారు.

రెవెన్యూ శాఖలో సంస్కరణలు

రెవెన్యూ శాఖలో సంస్కరణలు చేపడుతున్నట్టు మంత్రి డిబివి స్వామి తెలిపారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసిలా గత ప్రభుత్వం అమలులోకి తెచ్చి ల్యాండ్ టైటలింగ్ చట్టాన్ని అసెంబ్లీ సమావేశాలలోనే రద్దు చేశామన్నారు. దీంతో పాటు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలపై వ్యక్తు లచిత్రాలు ముద్రించే విధానాన్ని తొలగించి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన బూ దందాలు నిగ్గు తేల్చేందుకు 45 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. తీసుకున్న ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కరిస్తామన్నారు. ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ కోసం అందిన దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేయకుండా పెండింగ్‌లో ఉంచాలని అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు.

వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ

రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు 8893 క్వింటాళ్ళ వివిధ రకాల విత్తనాలు కేటాయించగా, ఇప్పటి వరకు 3083 క్వింటాళ్ల విత్తనాలను 10 వేల మంది రైతులకు కోటి 15 లక్షల రాయితీపై సరఫరా చేశామన్నారు. ఖరీఫ్ 2024 సీజన్‌కు జిల్లాకు 57,647 మెట్రిక్ టన్నుల ఎరువులు కేటాయించగా, 42106 క్వింటాళ్ళ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో సెప్టెంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు పశుగణన చేయటానికి అన్ని ఏర్పాట్లూ జరిగాయన్నారు. ఇందుకు 306 ఎన్యుమరేటర్లు, 75 మంది పర్యవేక్షకులు ఇంటింటికీ తిరిగి వివరాలను యాప్‌లో నమోదు చేస్తారన్నారు.

వేగవంతంగా గృహ నిర్మాణం

జిల్లాలో గృహ నిర్మాణ పథకంలో 16,057 గృహాలను రూ.289 కోట్లా 2 లక్షల వ్యయంతో చేపట్టి డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరో 25,815 గృహాలను 2025 జూన్ నాటికి పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, చంద్రన్న బీమా, సంక్షేమ ఫలాలను అర్హులకు అందిస్తున్నామన్నారు. మహిళా, శిశు సంక్షేమం, వైద్య, ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, పౌర సరఫరాలు, పరిశ్రమలు, డ్వామా, విద్యుత్, పంచాయతీ రాజ్, రహదారులు, భవనాల శాఖలలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, నగర మేయర్ గంగాడ సుజాత, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అదనపు ఎస్పి కె.నాగేశ్వర రావు, డిఆర్ఓ వి.విశ్వేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమర యోధుల కుటుంబాలకు సత్కారం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రి డాక్టర్ డిబివి స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా ఘనంగా సన్మానించారు. కీర్తిశేషులు టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనవడు సంతోష్ కుమార్, కీర్తిశేషులు మాటుమడుగు సుబ్రహ్మణ్యం కుమార్తె దాసరి నాగ సులోచన, కీర్తిశేషులు కరవది వెంకటేశ్వర్లు కుమార్తె రావిపాటి సుబ్బలక్ష్మి, అల్లుడు శేషగిరి రావు, గంగవరపు వందనం కుమారుడు సుబ్బారావును మంత్రి, కలెక్టర్ సన్మానించారు. మాజీ సైనికులను మంత్రి డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి సన్మానిచారు.

డ్రీమ్స్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వ్యవసాయ శాఖ, సమగ్ర శిక్ష, విద్య శాఖ, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, వైద్య, ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, జలవనరుల శాఖ, గహ నిర్మాణ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, అటవీ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. వ్యవసాయ శాఖ శకటానికి మొదటి బహుమతి, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా శాఖ శకటానికి రెండో బహుమతి, విద్యా శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించగా, సంబంధిత శాఖల అధికారులకు మంత్రి స్వామి మెమోంటోలను అందచేశారు.

అలరించిన సాంస్కతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. డ్రీమ్స్ విద్యార్డులు మొదటి బహుమతి, బండ్లమిట్ట ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ, ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులకు తృతీయ బహుమతి లభించాయి. ఉపాధ్యాయులకు, విద్యార్డులకు మంత్రి మెమోంటోలను అందజేసి అభినందించారు.

ప్రథమ బహుమతి సాధించిన వ్యవసాయశాఖ శకటం

ఆకట్టుకున్న స్టాల్స్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా లోని వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ, మెప్మా, పరి శ్రమల శాఖ, విద్య శాఖ, రెడ్ క్రాస్, అటవీ శాఖ, మైనింగ్, మత్స్య శాఖ, వ్యవ సాయ శాఖ, పశుసంవర్ధక శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలుపై ప్రత్యేకంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాల్‌కు మొదటి, అటవీ శాఖకు ద్వితీయ, రెడ్ క్రాస్ సొసైటీ శాఖకు తృతీయ బహుమతి లభించాయి. ఆయా శాఖల అధికారులకు, మంత్రి మెమోంటోలను అందజేశారు.

వీరోచితమైన పోరాటాలతోనే స్వాతంత్ర్య ఫలాలు

(మొదటిపేజీ తరువాయి)

హామీని అమలు చేయడం సాహసోపేత నిర్ణయమన్నారు. జగనన్న పాసు పుస్తకాలను రద్దు చేసి ఏపీ రాష్ట్ర ప్రభుత్వ రాజ ముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వమని ఆయన పునరుద్ఘాటించారు. సమిష్టి కషితోనే బాపట్ల జిల్లా అభివద్ధి బాటలో పయనిస్తుందన్నారు. అందరి భాగస్వామ్యంతోనే పురోభివద్ధి సాధ్యమన్నారు. ఒకవైపు అధికారులు, మరోవైపు ప్రజల సహకారం తోనే జిల్లాను మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. అన్ని ప్రాంతాలు, అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం విశేషంగా కషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన శకటాలు జిల్లా ప్రగతిని, అబివృద్ధిని చాటాయి. స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఆహ్వానితులను ప్రేక్షకులను ప్రత్యేకంగా అలరింపజేశాయి. వేడుకల్లో భాగంగా జిల్లా అధికారులు, సిబ్బందికి మంత్రి గొట్టిపాటి, ప్రజాప్రతినిధులు ప్రశంసాపత్రాలను అందజేశారు. పోలీస్ శాఖలో చేసిన సేవలకు గుర్తుగా 15 మంది జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ పతకాలను ప్రకటించింది. ఒకరికి ఏపీ పోలీస్ ఉత్తమ సేవా పతకం, ముగ్గురికి ఏపీ పోలీస్ సేవా పతకాలను, ఆరుగురికి డీజీపీ కమెన్డేషన్ డిస్క్ కాంస్య పతకాలను, ఐదుగురికి డీజీపీ కమెన్డేషన్ డిస్క్‌లను మంత్రి గొట్టిపాటి అందజేశారు. వీరితో పాటు జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 44 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, ప్రముఖులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

వెలిగొండ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. సిపిఎం జిల్లా శిక్షణా తరగతులు స్థానిక రెడ్డి మహిళా కళాశాలలో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతులకు హనీఫ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం జిల్లావ్యాప్తంగా వర్షాభావం లేనందున కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, పంటల సాగు 30 శాతానికి మించి లేవని అన్నారు. ఎగువ రాష్ట్రాలలో కురిసిన భారీవర్షాల వల్ల కష్ణా, గోదావరి నదులపై ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తిగా నిండి కొన్ని వందల టిఎంసిల నీరు సముద్రంలో కలుస్తోందన్నారు. పశ్చిమ ప్రకాశం మరియు కడప, నెల్లూరు జిల్లాల వరప్రసాదిని అయిన శ్రీ పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి టన్నెల్ పూర్తయి మూడు సంవత్సరాలు అయ్యిందని, వెలిగొండ ముంపు గ్రామాల ప్రజలకు నష్టపరిహారం చెల్లించినట్లయితే వెంటనే కష్ణానది నుండి శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను పూర్తయిన మొదటి సొరంగం ద్వారా వెంటనే విడుదల చేయడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. కొన్ని వందల టీఎంసీల నీరు కష్ణానది నుండి సముద్రంలో కలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పరిహారం చెల్లించి, ఈ సీజన్లోనే మొదటి సొరంగం ద్వారా నీటిని విడుదల చేయాలని, కనీసంగా 10 టిఎంసిల నిల్వ నీరు నిలువ ఉండేలాగా చర్యలు తీసు కోవాలన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వెలిగొండ ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యం వహించిందని, గత ప్రభుత్వం చేసిన పొరపాటును పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం జిల్లా శిక్షణా తరగతులకు సిపిఎం మార్కాపురం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య అధ్యక్షత వహించారు. శిక్షణ తరగతుల ప్రారంభ సూచికగా సిపిఎం జెండాను పార్టీ సీనియర్ సభ్యులు కోర్సు అడివయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య, డీకేఎం రఫీ, ఊసా వెంకటేశ్వర్లు, ఆవులయ్య, డి.తిరుపతిరెడ్డి, జె.నాగరాజు, గుంటూరు కొండయ్య, షేక్ అన్వర్, ఊసా రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో 'నరసింహం'

(మొదటిపేజీ తరువాయి)

వినిపించారు. తొలుత నరసింహం చిత్రపటానికి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. సాయి పబ్లిక్ స్కూల్ దగ్గర నుంచి ఆంధ్ర ప్రజా నాట్యమండలి బందం సభ్యులు విప్లవ గీతాలు ఆలపిస్తూ నిర్వహించిన ర్యాలీ గ్రామస్తులు అకట్టుకుంది. ఒంగోలు రిమ్స్ కాలేజి హెచ్ఒడి సుధాకర్ మాట్లాడుతూ నూతలపాటి నరసింహం భౌతికకాయాన్ని మెడికల్ కాలేజీకి దానం చేసి వైద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడ్డారన్నారు. నరసింహంను ఆదర్శంగా తీసుకుని మరణానంతరం పార్థివదేహాలు వృథాగా పోకుండా దానం చేయడం ద్వారా వైద్య రంగానికి దోహదపడాలన్నారు. సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నాయకులు చంద్రరాజగోపాల్, జాలా అంజయ్య, వెంకటేశ్వర్లు, ఎస్‌ఏ గౌస్, సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు, పసుపులేటి పెంచలయ్య, జి.శ్రీనివాసులు, జిబివి కుమార్, మున్వర్ సుల్తాన్, సిపిఎం గుడ్లూరు మండల సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, సిపిఎం నాయకులు కె.వెంకయ్య, జి.స్టాలిన్, ఎస్.విజయలక్ష్మి, రామాల శివ రామిరెడ్డి, రామకష్ణయ్య, పొట్లూరి రామచంద్రయ్య, ఎస్.కె.ఖాదర్‌బాషా, చేవూరు సిపిఎం నాయకులు ఇరువురి బ్రహ్మయ్య, దన్యాసి పిచ్చయ్య, నరసింహం సోదరులు వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, కుమారుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోర్టు వారి నోటీసు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, అద్దంకి వారి కోర్టులో

I.A.NO: 357/2024
IN
O.S.NO:152/2015

Between:
అడపా దేవి .....పిటిషనరు/వాది
మరియు
మేదరమెట్ల రవికిరణ్ మరియు ఇంకొకరు
....రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To

2వ రెస్పాండెంట్: తిరుమలశెట్టి మారుతీ కుమార్, తండ్రి కోటేశ్వరరావు, ప్రెసిడెంట్, భావన వెల్ఫేర్ సొసైటీ, నం.192/2008, మేదరమెట్ల గ్రామం , కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా,

2వ రెస్పాండెంట్ అయిన మీపై పిటిషనరు అయిన అడపా దేవి అనువారు, మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, అద్దంకి వారి కోర్టులో, ఒ.యస్. నం. 152/2015 దావాలో, ఐ.ఏ. నం. 357/2024 లో, 2వ రెస్పాండెంట్ అయిన మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనకుండా కాల యాపన చేయుచున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేది: 20-08-2024న ఉదయం గం: 10-30ని:లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోన వలయును. లేని యడల సదరు పిటిషను / దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయజేడమైనది.

వాయిదా తేది : 20-08-2024
అద్దంకి
తేది : 15-08-2024 ఇట్లు
నాదెండ్ల దశరథరామయ్య
వాది తరుపు అడ్వకేట్, అద్దంకి.

మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెంబర్:9/2019
ఇన్
ఓ.ఎస్.నెంబర్:23/2014

షేక్ మస్తాన్ వలి ...డి.హెచ్.ఆర్/వాది
వర్సెస్
మార్తాల శ్రీనివాసరెడ్డి ...జె.డి.ఆర్/ప్రతివాది

వేలం యిస్తిహారు

ఈ నెంబర్ జె.డి.ఆర్. తాలూకూ క్రింద వివరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తేది:09-09-2024దిన గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట వేలం జరుగును. కావున పాటదారులు వచ్చి పాడుకొనవలయును.

వేలం షెడ్యూలు

ప్రకాశం జిల్లా - పూర్వం మార్కాపురం సబ్ డిస్టిక్టు - ప్రస్తుతం ఒంగోలు సబ్ డిస్ట్రిక్టు - పొదిలి సబ్ రిజిస్ట్రేషను - పొదిలి మండలం- పొదిలి టౌను - విశ్వనాధపురం - వైఎస్ఆర్ నగర్ మెయిన్ రోడ్డు - డోర్ నెంబర్ 10-74/6 - ఆర్.సి.సి. బిల్డింగు - కొలతలు తూర్పు పడమర 60 అడుగులు - దక్షిణము ఉత్తరము 40 అడుగుల స్థలము. దీనిలో తూర్పు పడమర 35 అడుగులు - దక్షిణం ఉత్తరం 55 అడుగుల ఆర్. సి. సి. బిల్డింగు మరియు స్థలము.

హద్దులు

తూర్పు:- లే అవుట్ రోడ్డు. **దక్షిణం:-** గతంలో కనుబుద్ధి వెంకటరెడ్డి స్థలం ప్రస్తుతం కాసు వెంకటేశ్వర రెడ్డి ఇల్లు. **పడమర:-** లేఅవుట్ రోడ్డు. **ఉత్తరం:-** గతంలో సాయి రాజేశ్వరరావు స్థలం ప్రస్తుతం మోరా రామిరెడ్డి గారి ఇల్లు.

వేలం తేదీ: 09-09-2024
డి.హెచ్.ఆర్. విలువ : రూ.3,00,000/-
అమీనా విలువ : రూ.10,00,000/-
సబ్ రిజిస్టార్ విలువ : రూ.56,28,260/-
దరిశి
తేది :15-08-2024 ఇట్లు
ఎం.వి.రమణ కిషోర్,
బీకాం, ఎల్.ఎల్.బి,
అడ్వకేట్ మరియు నోటరీ,
పొదిలి మరియు దర్శి ప్రకాశం జిల్లా.
సెల్ : **9948139224.**

పిచ్చోడి చేతిలో సచివాలయం...!

ప్రజాశక్తి-శింగరాయకొండ

సచివాలయ భవనం పిచ్చోడి చేతిలోకి వెళ్లింది. గత ప్రభుత్వ హయాంలో మంత్రిగా పని చేసిన డాక్టర్ ఆదిమూలపు సురేష్ వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నికల కోడ్‌కు ముందు సచివాయాల భవనాలు పూర్తిగా కాకముందే హడావుడిగా ప్రారంభోత్సవం చేశారు. ఆతర్వాత సచివాలయ సిబ్బంది వాటి వైపు కన్నెత్తి కూడా చూడలేదు. దీంతో ఓ పిచ్చోడు ఓ సచివాలయాన్ని తన షెల్టర్‌గా మార్చుకున్నారు. చెత్తాచెదరం బస్తాల్లో నింపి తీసుకొచ్చి సచివాయం వరండాలో పేరుస్తున్నాడు.

శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామ పంచాయతీ లోని రెండు సచివాలయాలు నిర్మించారు. ఒకటి డాక్టర్ తోటలోనూ మరొకటి ట్రంకురోడ్డు ప్రక్కనే నిర్మించారు. ఈ సచివాలయ భవాల నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యింది. చిన్న చితక పనులు మాత్రమే పూర్తి చేయాల్సిఉంది. బిల్లులు రావని కాంట్రాక్టర్లు ఆ పనులు నిలిపివేశారు. వైసిపి నాయకులు ఆ భవనాలకు ప్రారంభోత్సవాలు చేసి పెద్దపెద్ద శిలాఫలకాలు ఆవిష్కరించారు. వాటిపై తమ పేర్లు వేసుకొని వదిలేశారు. నాయకులకు వత్తాసుగా అధికారులు కూడా పనులు పూర్తిగా కాకుండానే సచివాలయ భవనాలకు తల ఊపారు. ప్రారంభోత్సం అయినప్పటికీ కొత్త భవనంలోకి సచివాలయంలోకి సిబ్బంది రాలేదు. దీంతో మూలగుంటపాడు సచివాలయం పిచ్చోడి చేతిలోకి వెళ్లింది. ఆ పిచ్చోడు చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెత్త చెదారని మూటలు కట్టి తెచ్చి సచివాలయం పంచలో పెడుతున్నాడు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ ఈ సచివాలయం మందు నుంచే రాహదారిపై రాకపోకలు సాగిస్తున్నారు. అయినప్పటికీ అటు వైపు ఎవరూ కన్నెత్తి చూడటం లేదు. అక్కడ చెత్త చెదారం ఏమిటి అనేది అడిగే అధికారి లేకపోవడం విశేషం. కొండపి ఎమ్మెల్యే గెలుపొందిన డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ప్రస్తుతం రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయ, వాలంటీర్లు, వయోవద్దుల శాఖ మంత్రిగా ఉన్నారు. సచివాలయ వ్యవస్థ ప్రస్తుతం డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చేతిలో ఉంది. అయిన ప్పటికీ సచివాలయాల వ్యవస్థ పరిస్థితి దారుణంగా ఉంది. కొన్ని భవనాలు గత ప్రభుత్వ హయాంలో తమ పేర్లు రాసుకొనేందుకు ప్రారంభించారు. మరి కొన్ని భవనాలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. అధికారులు వాటికి ప్రారంభోత్సవాలు చేయకుండా నిలుపుదల చేశారు. ప్రారంభోత్సవం చేసిన సచియవాల భవనాల పరిస్థితి పిచ్చోడు చేతిలో రాయిలాగా ఉంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులైన స్పందించి సచివాలయాలు అద్దె భవనాల నుంచి సొంత భవనాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సచివాలయం వరండాలో పెట్టిన చెత్తా చెదారం

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సత్రావారిపాలెంలో పశు గణాభివద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ చికిత్స శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపి పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ వైద్యశిబిరాల ద్వారా పశువులలో గర్భకోశ వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి చికిత్స సకాలంలో అందించవచ్చునని తెలిపారు. వైద్య శిబిరంలో ఎదగాని పశువులకు, తిరగకట్టే పశువులకు శింగరాయకొండ పశు వైద్యులు డాక్టర్ ఎన్.హజరత్ పరీక్షలు నిర్వహించారు. . అనారోగ్యంతో బాధపడుతున్న గొర్రెలకు చికిత్స అందించారు. నాచురల్ రెమెడీస్, ఇంటాస్, విర్‌బాక్ మరియు వేట్ క్వీనల్ కంపెనీల మెడికల్ రిప్రజెంటేటివ్ ఆధ్వర్యంలో మందులు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాకల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, పొన్నలూరు పశువైద్యాధికారి డాక్టర్ పి.కోటేశ్వరరావు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రూ.10 వేల నగదు అందజేత

ప్రజాశక్తి-మద్దిపాడు

పదోతరగతి ఫలితాలలో ప్రతిభకనబరిచిన విద్యార్థినికి దాతలు నగదు ప్రోత్సాహం అందజేశారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని కడియాల యానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పిన్నింటి శ్రీరాములు జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు కిషోర్, కళ్యాణి ఈ ఏడాది పది ఫలితాలలో ప్రతిభ కనబరిచి ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన షేక్ సమీరాకు రూ.10,000 నగదు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ఆ నగదును విద్య కమిటీ ఛైర్మన్ షేక్ అబ్దుల్ సమ్మద్ , ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, వైస్ ఛైర్మన్ స్వరూపారాణి చేతుల మీదగా విద్యార్థినికి అందజేశారు. ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.10,000 నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు దాత కళ్యాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

చిన్నారికి ఆశీర్వాదం

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని నేతివారిపాలెం గ్రామానికి చెందిన కంచర్ల బలరాం, అనూష దంపతుల కుమార్తె చైత్ర ఓణీల వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొని చిన్నారి చైత్రను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ జి.రామయ్యచౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు యలమందనాయుడు, నాయకులు బత్తుల నారాయణ స్వామి, నరసారెడ్డి, వసంతరావు, పెదబాబు, ఎన్. సుబ్బారామయ్య, బి.సోమయ్య, కాలేషా, దామా మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

ప్రజాశక్తి- కొత్తపట్నం

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధి పలు కార్యక్రమాలు నిర్వహించారు. మూడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, శ్రీవాణి విద్యానికేతన్ విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ప్రతి తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా అవార్డు అందజేశారు. అత్యధిక హాజరు సాధించిన విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి అవార్డులు అందజేశారు. ప్రముఖ హైరిస్క్ ప్రెగ్నెన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ చాపల శాంత కుమారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కొత్తపట్నం, పల్లెపాలెం గ్రామాల్లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన చిరంజీవి, రేవు దివ్య, హాస పల్లవిని ప్రత్యేకంగా అభినందించి నగదు బహుమతి, ఉత్తమ విద్యార్థి అవార్డు మరియు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మస్తాన్, ప్రసాద్, తిరుమలాచి, చాపల కోటేశ్వరరావు, శ్రీరామ్ హాస్పిటల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, నాగరాజు , పున్నయ్య, ఎంపిటిసి నరసింహా రావు, గ్రామ కాపు పోతురాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ శాంతకుమారి

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

ప్రజాశక్తి- మద్దిపాడు

మండల పరిధిలోని ఇనమనమెళ్లూరు జడ్‌పి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి ఫలితాల్లో మండల స్థాయి ద్వితీయ స్థానంలో నిలిచిన చందలూరు సాయి భార్గవ్‌కు దాతలు కసుకుర్తి సుధాకర్ రెడ్డి , విజయలక్ష్మి దంపతులు రూ.10,000 నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. అదేవిధంగా పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు దాత వాకా నాగిరెడ్డి రూ.10,000 నగదు అందజేశారు. అదేవిధంగా 6,7,8,9 తరగతులలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు దాత దేవరపల్లి వెంకటరమణ రెడ్డి రూ.5000 చొప్పున అందజేశారు. ఏడవ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు దాత నయనాల ఆంజనేయులు రూ.2000 అందజేశారు. విద్యా కమిటీ తరుపున నయనాల భావనారాయణ విద్యార్థులకు స్వీట్లు అందజేశారు. వివిధ ఆటల పోటీలు, సాంస్కతి కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సచివాలయం సెక్రటరీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగ కళ్యాణి, దాతలు పాల్గొన్నారు.

సాయి భార్గవ్ కు నగదు ప్రోత్సాహం అందజేస్తున్న దాతలు

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి

ప్రజాశక్తి-కొండపి

ప్రతి విద్యార్థి కష్ట పడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని వెన్నూరు గ్రామ సర్పంచ్ జి.సంధ్యారాణి తెలిపారు. వెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర్య వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు డి.భారతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, ఎస్ఎంసి ఛైర్మన్ కొండ్ర మాలకొండయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం అంజలి గ్రానైట్స్ అధినేత పోతినేని హరిప్రసాద్ ఆర్థిక సాయంతో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

హనుమంతరావుకు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-కొండపి : కొండపి తహశీల్దారు కార్యాలయంలో ప్రస్తుతం ఆర్ఐగా, గతంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన హనుమంతరావు ఉత్తమ అవార్డు ఎంపికయ్యాడు. ఒంగోలులో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి చేతుల మీదుగా హనుమంతరావు ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పి దామోదర్ పాల్గొన్నారు.

చక్రపాణికి ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకుడిగా పని చేస్తున్న తొట్టెంపూడి చక్రపాణి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఒంగోలు పేరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా చక్రపాణి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి సైమన్ విక్టర్, డిఐఇఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు

అన్నదానం చేస్తున్న నాయకులు

డొక్కా సీతమ్మ అన్నదాన క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్ : స్థానిక లాయర్‌పేటలోని డొక్కా సీతమ్మ సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన క్యాంటీన్'ను జనసేన పార్టీ ఆంధ్రా రీజనల్ కన్వీనర్ చీకటి వంశీదీప్, ఒంగోలు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి గురువారం ప్రారంభించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన క్యాంటీన్ నిర్వాహకులు, జనసేన పార్టీ ప్రచారకమిటీ జిల్లా కో ఆర్డినేటర్ జడా బాల నాగేంద్ర యాదవ్, కార్పొరేటర్ ఆదిపూడి శాండిల్యా, టిడిపి నాయకులు కండె రమణా యాదవ్, తెలకపల్లి గాంధీ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దాతలు

నగదు బహుమతులు

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్ : కొప్పోలు భవనం వెంకారెడ్డి ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగదు పురస్కారం అందజేశారు. 514 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన నిడమర్తి స్వరూప్‌కు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నల్లూరి వెంకటరావు తమ తల్లి తండ్రుల జ్ఞాపకార్థం రూ.5,014 నగదు మరియు షీల్డ్ అందజేశారు. 477 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన అన్నపరెడ్డి లోకేష్, 466 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన కుర్రా వెంకట రాజ్యలక్ష్మికి మన్న ఫౌండేషన్ ఫౌండర్ ఎస్.కె శ్రీను బాషా ఆర్థిక సాయంతో ఎస్.కె. అజిమున్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.1,500 వేల నగదు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు, ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, ఉపాధ్యాయులు వీర రాఘవులు, సుధాకర్ రావు, శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు అవార్డులు

అవార్డు పొందుతున్న భట్టిప్రోలు సర్వేయర్ శ్రీనివాసరావు

ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న వాలేశ్వరరావు

అవార్డు అందుకుంటున్న చీరాల ఎస్‌బి హెచ్‌సి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ శాఖలో పనిచేస్తున్న అధికారులకు ఉత్తమ అవార్డులు లభించాయి. తహశీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న సర్వేయర్ బి శ్రీనివాసరావుకు ఉత్తమ సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ దరియాకు ఉత్తమ ఆపరేటర్‌గా కలెక్టర్, రేపల్లె ఆర్డిఓ హేల షోరోన్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. మండల సమైఖ్య కేంద్రంలో పనిచేస్తున్న ఎపిఎం జి శ్రీమన్నారాయణకు ఉత్తమ ఎపిఎం, రేపల్లె క్లస్టర్ స్త్రీ నిధి మేనేజర్ పిల్లి అశోక్, ఎకౌంటెంట్ బత్తుల శిరీషకు డిఆర్డిఎ పిడి పిచ్చయ్య చేతుల మీదగా అవార్డులు అందుకున్నారు.

రేపల్లె : పట్టణంలో ఇంటిలిజెన్స్ డిపార్ట్మెంట్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తు ఉత్తమ ప్రతిభ కనపర్చిన కొల్లిపర వాలేశ్వరరావుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వెంకట మురళి, ఎస్పి తుషార్ డూడీ చేతుల మీదగా ప్రశంసా పత్రం, ఉత్తమ సేవా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా వాలేశ్వరావును పలువురు పోలీస్ అధికారులు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

వేటపాలెం : చీరాల సబ్ డివిజనల్ డ్రైనేజీ డిఈ ద్రాక్షర వెంకట సుబ్బారావు, చీరాల రూరల్ సీఐ నిమ్మిగడ్డ సత్యనారాయణ, స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మల్లారపు శ్రీనివాసరావు, తహశీల్దారు కార్యాలయంలో విఆర్ఎ ఎబినేజర్ అవార్డులు అందుకున్నారు.

చీరాల : మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులు మీదుగా ఉత్తమ ఎస్బి హెడ్ కానిస్టేబుల్ అవార్డుతో పాటు డిజిపీ కార్యాలయం నుంచి ఉత్తమ అధికారి అవార్డును పెద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న సీఐ నిమ్మిగడ్డ సత్యనారాయణ, కానిస్టేబుల్ మల్లారపు శ్రీనివాసరావు, డిఈ ద్రాక్షర వెంకట సుబ్బారావు

విద్యుత్‌శాఖ శకటానికి ప్రథమ స్థానం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాపట్ల పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన శకటాలు జిల్లా ప్రగతిని, అభివద్ధిని చాటాయి. శకటాల ప్రదర్శనలో విద్యుత్‌శాఖ శకటం ప్రదమ స్థానం, గృహ నిర్మాణ శాఖ శకటం ద్వితీయ స్థానం, విద్యా శాఖ శకటం తృతీయ స్థానంలో నిలిచాయి. విద్యుత్ శాఖ అధికారులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందించారు. వివిద పాఠశాలల విద్యార్థునీ, విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు, సాంస్కతిక కార్యక్రమాలు ఆహ్వానితులు, ప్రేక్షకులను అలరించాయి.

బాపట్ల : పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల శకటాల ప్రదర్శనలో బాపట్ల, అద్దంకి, రేపల్లె, చీరాల మున్సిపాలిటీలు కలసి ఏర్పాటు చేసిన 'అన్న క్యాంటీన్' శక టానికి ఉత్తమ శకటంగా కన్సోలేషన్ బహుమతిని బాపట్ల మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్‌కు మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టరు జెవి మురళి, ఎస్పీ తుషార్‌డూడి, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎంఎల్ఎలు నరేంద్ర వర్మ, ఎంఎం కొండయ్య అందజేశారు.

ప్రదమస్థానంలో నిలచిన విద్యుత్‌శాఖ శకటం

ద్వితీయస్థానంలో నిలచిన గృహనిర్మాణశాఖ శకటం

తృతీయస్థానంలో నిలచిన విద్యాశాఖ శకటం

ఉత్తమ సేవలకు అవార్డులు

ప్రజాశక్తి - పంగులూరు

ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు ప్రధానం చేశారు. మండలంలోని పంగులూరు గ్రూపు దేవాలయంల కార్యనిర్వహణ అధికారి ఉప్పలమర్తి శ్రీనివాసరావు, తహశీల్దారు కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ మిడిదొడ్డి శరత్‌కు మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వెంకటరమణ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా స్థాయిలో అవార్డులు రావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముప్పవరం సెక్టార్ సిసి తుళ్లూరు శ్రీనివాసరావు ఆరోసారి ఉత్తమ సేవా అవార్డు డిఆర్‌డిఎ పిడి వై పిచ్చిరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న ఉప్పలమర్తి శ్రీనివాసరావు

అవార్డు అందుకుంటున్న జూ. అసిస్టెంట్ మిడిదొడ్డి శరత్

అవార్డు అందుకుంటున్న సిసి తుళ్లూరు శ్రీనివాసరావు

అనాథాశ్రమం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఆనందబాబు

అనాథాశ్రమం ప్రారంభం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు మిషన్ ఫర్ ది రూరల్ పీపుల్ ఫౌండేషన్ నిర్మించిన అనాధ పిల్లల ఆశ్రమ భవనాన్ని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్లటూరు గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథల పిల్లలకు ఆశ్రమంను ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో నిరుపేద ప్రజలకు ఈ ఆశ్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆశ్రమ నిర్మాణానికి కృషి చేసిన ఫౌండేషన్ సభ్యులు, పాస్టర్లకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పాస్టర్ రత్నం, ప్రకాష్, వెల్లటూరు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిభగల విద్యార్థులకు నగదు బహుమతులు

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని కాకానిపాలెం, తిమ్మాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో జరిగిన 78వ స్వాతంత్ర్య వేడుకల్లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మలాది శ్రీనివాసరావు సౌజన్యంతో గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రధమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు రూ.10వేల నగదు పారితోషకం అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు గురవయ్య, గంగాధరరావు, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు చప్పిడి వీరయ్య, చుండూరి మురళీసుధాకరరావు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, గాడేపల్లి దివాకరదత్తు, సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న తోకల కృష్ణమోహన్

బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో స్థానిక ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. క్విజ్ పోటీల్లో శారద హైస్కూలు, శాతవాహన, ఆక్స్‌ఫర్డు పాఠశాల, వైఆర్ హై స్కూలు, ఇంకొల్లు సాయిరాం స్కూలు, ఇడుపులపాడు ప్రాథమికోన్నత పాఠశాల, నాగులపాలెం గురుకుల పాఠశాల, జాగర్లమూడి, కుంకలమర్రు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. శారద హై స్కూల్ విద్యార్థులు ద్వితీయ, శాతవాహన స్కూల్ విద్యార్థులు తృతీయ బహుమతి పొందారు. గెలుపొందిన విద్యార్థులకు రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ బహుమతులు గురువారం అందజేశారు. కార్యక్రమంలో తేళ్ల రమేష్ చంద్ర, దండా శ్రీనివాసరావు, జి శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, పి ఉదయభాస్కర్, ఎన్ శ్రీనివాసరావు, కె ఆంజనేయులు, బి రాజగోపాలరెడ్డి, కె అశోక్, ఎం వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

మంత్రిచే ప్రశంస పత్రం అందుకుంటున్న విద్యార్థులు

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - పంగులూరు

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బాపట్లలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో మండలంలోని కొండమంజులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ వెంకటరమణ, మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎపి జీవవైవిద్యం ఆధ్వర్యంలో 'జీవవైవిద్య పరిరక్షణలో యువత పాత్ర' అనే అంశంపై జిల్లాస్థాయిలో గత సోమవారం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కొండ మంజులూరు పాఠశాలకు చెందిన యల్లంకి సంధ్యారాణి వకృత్వంలో, చాతరాజుపల్లి పవన్ గోపికృష్ణ, పంచుమర్తి హితేంద్ర క్విజ్ పోటీలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. వీరికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులను హెచ్‌ఎం ఇమ్మడిశెట్టి అనిత, ఉపాధ్యాయులు అభినందించారు.

పారిశుధ్య కార్మికులకు వస్త్ర దానం చేస్తున్న షాలెం రాజ్

కార్మికులకు వస్త్ర బహూకరణ

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని మూల్పూరు గ్రామంలో పారిశుధ్య కార్మికులకు గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెం రాజ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వస్ర బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే అంశాల్లో పారిశుధ్యం ప్రధానమైనదని అన్నారు. నిరంతరం గ్రామాలను శుభ్రపరుస్తు ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా పని చేసే పారిశుధ్య కార్మికులను సత్కరించడం గర్వకారణం అన్నారు.

ఊరూరా జెండా రెపరెపలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం వచ్చిందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, నగర మేయర్ గంగాడ సుజాత పేర్కొన్నారు. 78వ స్వాతంత్రదినోత్సవం సందర్భంగా గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను మేయర్ గంగాడ సుజాత ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే నగర ప్రజలకు స్వాతంత్ర దితన్సోవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం జస్వంతరావు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

పెన్షనర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో....

ఎపీ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోషియేషన్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్‌శాఖ ప్రభుత్వ పెన్షనర్స్ అసోషియేషన్ ఒంగోలు బ్రాంచి ఆధ్వర్యంలో స్థానిక ఆర్అండ్‌బి కార్యాలయం వద్ద ఉన్న పెన్సనర్స్ అసోషియేషన్ కార్యాలయం వద్ద 78వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను అసోషియేషన్ ఒంగోలు బ్రాంచి అధ్యక్షులు కె రామ మోహనరావు ఎగుర వేశారు. ఈకార్యక్రమంలో పెన్షనర్స్ అసోషియేషన్ నాయకులు పాపారావు, వెంకటేశ్వర్లు, నాగభూషణం శేషయ్య,సత్యనారాయణ రాజు, కట్టయ్య, జిలాని, సుబ్బారావు, బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి. ప్రసాదరావు

ప్రజాశక్తి కార్యాలయంలో..

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి.ప్రసాదరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ చరిత్ర గురించి వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌వి.బ్రహ్మం, ఎ.సువర్ణరాజు పాల్గొన్నారు.

టంగుటూరు : మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తూర్పునాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య జాతీయ జండాను ఎగుర వేశారు. అనంతరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు 553 సాధించిన రవళికి కృష్ణకుమార్ రూ.10 వేల నగదు బహూకరించగా సత్య అందజేశారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి గ్రామ సర్పంచి తల్లపనేని రవికుమార్ ఆర్థిక సాయం అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి తెలిపారు. ఫ్లాగ్ పోల్ నిర్మాణం, పాఠశాలలోని కిచన్ మరమ్మతులకు కృష్ణకుమార్ రూ.20,000 ఆర్థిక సాయం అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు ఆర్థిక సాయం అందిస్తామని దామచర్ల సత్య తెలిపారు. ఈ సందర్భంగా సత్యను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఎస్ఎంసి చైర్మన్ దామచర్ల మాధవరావు,

ఒంగోలులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్

సర్పంచి తల్లపనేని రవికుమార్, టిడిపి గ్రామ అధ్యక్షుడు పాతూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. టంగుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి మద్దిరాల మమత, కాకుటూరివారిపాలెం పంచాయతీలో కొమ్మినేని రమణమ్మ, సూరారెడ్డిపాలెంలో నర్రా శైలూషా, కారుమంచిలో మన్నం శ్రీనివాస్, జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి బెల్లం నిర్మల జాతీయ జండా ను ఎగుర వేశారు.

రైజ్ ఇంజినీరింగ్ కాలేజిలో..

వల్లూరు సమీపంలోని రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శిద్దా భరత్ జాతీయ జండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు శిద్దా ప్రవల్లిక చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంతరావు, ఆశీష్, ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రహమణ్యం, కెవి. రమేష్ పాల్గొన్నారు.

కొండపి : 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని వాడ వాడలా మువ్వన్నెల జెండా రెప రెపలాడింది.ఈ సందర్భంగా కొండపిలో 200 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వమించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కొండసింగు స్వప్నకుమారి, పంచాయతీ రాజ్ డిఇ కార్యాలయం వద్ద డిఇ జె.రవిబాబు, ఎంఇఒ-2 రామారావు జాతీయ జెండాను ఎగరవేశారు. డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ స్వామిదాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నాగులుప్పలపాడు : మండలంలోని వివిధ గ్రామాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, కార్యదర్శులు జాతీయ జెండాలు ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి నలమలపు అంజమ్మ, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు కె. ప్రవీణ్‌కుమార్ లు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమణి, డిప్యూటీ తహశీల్దారు జయలక్ష్మి, నలమలపు కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి : మండలపరిధిలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చీమకుర్తిలోని బూచేపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు పాల్గొన్నారు. స్థానిక పోలీసుస్టేషన్ వద్ద సిఐ ఎం సుబ్బారావు, ఉర్దూ పాఠశాలలో లయన్స్‌క్లబ్ డైరెక్టర్ , ఎస్ఎంసి చైర్మన్ చలువాది రమేష్ జెండా ఎగురవేశారు. అనంతరం జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ జవహర్, ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరినారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలు,ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

కొత్తపట్నం : కొత్తపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, 1999, 2000 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయులు, స్థానికులు గోనుగుంట సుబ్బారావు, పోకూరి వెంకటేశ్వరరావు ధర్మపత్ని పద్మావతి, సిద్ధాంతి వెంకటస్వామి పదవతరగతి, 6, 7, 8, 9 తరగతులలో ప్రథమ, ద్వితీయ, తతీయ, స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులు లేని,వికలాంగ విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. అందజేశారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు ధనజ్యోతి 10వ తరగతిలో 90 మార్కులు కంటే ఎక్కువ సాధించిన 14 మంది విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి స్కూల్ అభివద్ధి సభ్యులు పిన్ని బంగారయ్య విద్యార్థులకు స్వీట్లు అందజేశారు. అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు బొమ్మిశెట్టి నటరాజ్, గ్రామ సర్పంచి శ్రావణి, ఎంపిటిసి వెంకట్రావు, పిన్ని వెంకటేశ్వర్లు, అమర్నాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి, ఉపాధ్యాయులు, పాఠశాల సెక్రటరీ హరిబాబు స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్ పాల్గొన్నారు.

శింగరాయకొండ : మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కట్టా శోభారాణి, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు తన్నీరు వెంకటేశ్వర్లు, ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఇఒలు కె.శ్రీనివాసరావు, ఆవుల

కొండపిలో దేశనాయకుల వేషధారణలో చిన్నారులు

శ్రీనివాసరావు, మూలగుంటపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి, శింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి తాడిపర్తి వనజ, జాతీయ జెండాలు ఎగుర వేశారు. జనసేన కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు అయినాబత్తిన రాజేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. కలికివాయి మండల పరిషత్ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ప్రేమల మల్లికార్జున, గనిపినేని రవిచౌదరి, ప్రేమల బాబూరావు జెండా ఎగరవేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ టి.శ్రీరామ్ జాతీయ జెండాను ఎగరవేశారు. భాష్యం హైస్కూల్ విద్యార్థులు భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. శ్రీరామగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు డ్యాన్సులతో అలరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు శీలం సుబ్రహ్మణ్యం, సుదర్శి ప్రసాదరావు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను బహుకరించారు.

మద్దిపాడు : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జండాను టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో మద్దిపాడు మాజీ సర్పంచి ఉప్పుగుండూరి నాగేశ్వరావు, టిడిపి అధ్యక్షుడు కడియాల రఘుబాబు, మండవ గోపీచంద్, శుద్ధపల్లి అనిల్, షేక్ గౌస్, శుద్ధపల్లి నరసింహారావు, చింతల శ్రీనివాసరావు, రెబ్బవరపు ప్రభాకర్, రావి మహేష్, రావి నరసింహారావు, నవులూరి శివకష్ణ, పోకూరి శ్రీనివాసరావు, చుంచు హరిబాబు, వేల్పుల నాగరాజు, పాటిబండ్ల చెంచయ్య,చింతల రాంబాబు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దారు, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి వాక అరుణ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నగదు బహుమతి అందజేస్తున్న దామచర్ల సత్య

శింగరాయకొండలో దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు

చీమకుర్తిలో జెండా ఆవిష్కరిస్తున్న బూచేపల్లివెంకాయమ్మ

అవార్డు అందుకుంటున్న ఎంపిడిఒ జలజాక్షి

ఉత్తమ ఎంపిడిఒగా జలజాక్షి

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి ఎంపిడిఒ కె. జలజాక్షి ఉత్తమ ఎంపిడిఒగా ఎంపికయ్యారు. ఒంగోలు పేరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఆమె ఉత్తమ ఆవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఎస్‌పి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న ఎంఇఒ శివాజీ

ఉత్తమ ఎంఇఒగా శివాజీ

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి ఎంఇఒగా పనిచేస్తున్న కొల్లా శివాజీ ఉత్తమ ఎంఇఒ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి డోలాశ్రీ-ాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ అన్సారియా చేతుల మీదుగా శివాజీ ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న శివాజీకి చీమకుర్తి -1 ఎంఇఒ నరసింహారావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎస్‌కె. అక్బర్, చలువాది శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు జి. వెంకటేశ్వర్లు,ఎస్‌కె. శిలార్, దేవదాసు పీరుసాహెబ్, మన్నం సుబ్బారావు, ఆంజనేయులు, వీరారెడ్డి,వివిధ స్కూలు కాంప్లెక్స్ చైర్మన్లు బండి శ్రీనివాసరావు,కాంతారావు, రాంబాబు, భాస్కరశాస్త్రీ, రంగారావుఅభినందనలు తెలిపారు.

పద్మకు మంత్రి స్వామి నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

తెలుగు యువత నియోజక వర్గ అధ్యక్షుడు బెల్లం రామకృష్ణ మాతృమూర్తి బెల్లం పద్మ దిశ దిన కర్మ గురువవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీవీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొని పద్మ చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పారిశ్రామిక వేత్త బెల్లం జయంతిబాబు, టంగుటూరు మాజీ ఎంపిపి చదలవాడ చంద్ర శేఖర్, రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకుడు దోమతోటి వంశీ కృష్ణ, కారుమంచి అనిల్ కుమార్ ,జరుగుమల్లి మండల టిడి అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, నల్లమోతు వెంకటేశ్వర్లు, దగ్గుమాటి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-కొండపి : ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించాలని కళాశాల ప్రిన్సిపల్ యం.వెంకటేశ్వర్లు తెలిపారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు బ్యాగ్‌లు, టెస్టు పుస్తకాలు గురువారం అందజేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి మృతి

ప్రజాశక్తి - బాపట్ల

ప్రముఖ ఫోటోగ్రాఫర్ పివిఎస్ నాగరాజు సతీమణి, మండలంలోని ముత్తయ పాలెం అంగన్‌వాడి కార్యకర్త పి లక్ష్మి (42) డెంగ్యూ జ్వరం సోకి మృతి చెందారు. గత కొన్ని రోజులుగా డెంగ్యూ భారీన పడిన ఆమె గుంటూరు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుది శ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మ, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, సిడిపిఒ లక్ష్మీపార్వతి, ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు సంతాపం తెలిపారు. ఆమెకు కుమారుడు, భర్త ఫోటోగ్రాఫర్ నాగరాజు ఉన్నారు.

లక్ష్మి (ఫైల్ ఫోటో)

సరస్వతి విగ్రహం ఆవిష్కరిస్తున్న దృశ్యం

వైభవంగా సరస్వతి విగ్రహ స్థాపన

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రస్తుతం అమెరికాలో నివాసం ఉంటున్న చీరాలకు చెందిన సూదన రామమోహనరావు తన నాయనమ్మ సూదన లక్ష్మమ్మ జ్ఞాపకార్థం రు.50వేలతో సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన హెచ్‌ఎం భవనం బద్రిరెడ్డి పర్యవేక్షణలో రామమోహనరావు తల్లి, దండ్రులు కోటేశ్వరరావు సీతా మహాలక్ష్మి కుటుంబ సభ్యులు గురువాం మండలంలోని అక్కాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో వైభంగా నిర్వహించారు. గతంలో పాఠశాలకు అతని మిత్రులు గోరంట్ల వాసుబాబు పాఠశాలకు డొనేట్ చేసిన బోధనోపకరణాల ప్రారంభానికి వచ్చి తానేమైనా పాఠశాలకు ఇవ్వవచ్చాని అడిగి సరస్వతి విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల పలువురు అభినందించారు. దాత కుటుంబీకులు అచ్చుల కోటేశ్వరరావు, సామ్రాజ్యం, పాలెం వెంకట సురేష్, ప్రసన్న, అనుపమ, హేమంత్, పాఠశాల సిబ్బంది శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, బాల సుబ్రమణ్యం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రత్నప్రభ, వాణి, విశ్రాంత ఉపాధ్యాయిని రాణీ రత్నప్రభ, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మీ తనూజ, సుబ్బారావు, శివప్రసాద్, శివకృష్ణ పాల్గొన్నారు.

నగదు బహుమతి అందించిన పూర్వ విద్యార్థులు

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని అనంతవరంలో 2023 - 24 సంవత్సరంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు 1997-98 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు నగదు బహుమతి గురువారం అందజేశారు. మూడో స్థానం వచ్చిన అమ్మాయి చనిపోవడంతో ఆమె కుటుంబ సభ్యులకు రూ.15వేలు అందజేశారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల్లో ఏ అవసరం వచ్చినా తాము ఎప్పుడు అందుబాటులో ఉంటామని అన్నారు. పాఠశాల హెచ్‌ఎం కామినేని శ్రీనివాసరావు, చక్రపాణి, మాధవి, సోనీ, ప్రసాద్, సుబ్బారావు, సర్పంచ్ అలపర్తి ఉషారాణి, ఎంపిటిసి మాధవి, ఎస్ఎంసి చైర్మన్ బూసి రాజలక్ష్మి పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల పతాకం

బాపట్ల తెలుగుదేశం కార్యాలయంలో పతాక ఆవిష్కరణ

వేటపాలెంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

చీరాల పారిశుధ్య వాహనం ప్రారంభిస్తున్న కొండయ్య

ప్రజాశక్తి - బాపట్ల

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం కార్యాలయంలో ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎంఎల్ఎ నరేంద్ర వర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ నిర్మల్ కుమార్ జెండా ఆవిష్కరించారు. తహశీల్దారు కార్యాలయలో మహాత్ముడి విగ్రహానికి తహసిల్దారు పి కృష్ణకాంత్ పూలమాల వేసి నివాళులర్పించారు. డిపిఆర్‌ఒ కార్యాలయంలో ఎడి సుభాషిణి, వ్యవసాయ కళాశాల్లో అసోసియేట్ డీన్ పి ప్రసూన, వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల్లో అసోసియేట్ డీన్ డిడి స్మిత్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రైలుపేట ప్రాథమిక పాఠశాల్లో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి వేజెండ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. భావపురి విద్యా సంస్థల్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆవుల వెంకటేశ్వర్లు, జిట్టా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేటపాలెం : మహనీయుల ప్రాణత్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక మండల ప్రజాపరిషత్, తహశీల్దారు కార్యాలయాల్లో ఆయన జెండా ఎగురవేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు సిడిపిఒ కె ఉమా, రామన్నపేట పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కందేటి రమణ, కొత్తపేట, చల్లారెడ్డిపాలెం పంచాయతీల్లో స్పెషలాఫీసర్ స్వర్ణ శేషయ్య, వేటపాలెం, దేశాయిపేట పంచాయతీల్లో ప్రత్యేక అధికారి పి రామ్ కుమార్, వేటపాలెం పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు, ఎం ఫర్ సేవ ఆశ్రమం నందు ప్రతి వెంకట సుబ్బారావు జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంఎల్ఎ తనయుడు మహేంద్రనాథ్, టిడిపి సీనియర్ నాయకురాలు డాక్టర్ సజ్జ హేమలత, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు కర్ణ శ్రీనివాసరావు, తహశీల్దారు పార్వతి, ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ పాల్గొన్నారు.

రేపల్లె : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా జెండా ఆవిష్కరించారు. మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జాతీయ నాయకులను స్మరించుకున్నారు. ఉప్పూడి రోడ్డులోని తెలుగుదేశం కార్యాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. వైసిపి కార్యాలయంలో ఎంపీ మోపిదేవి వెంకటరమణరావు జండా ఆవిష్కరించారు. జనసేన కార్యాలయంలో జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ జెండా ఆవిష్కరించారు. కోర్టు ప్రాంగణంలో జడ్జి శ్రీనివాసరావు, ఆర్డీఒ హేలా షారోన్, తహశీల్దారు శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో టౌన్ సీఐ మల్లికార్జునరావు, గురుకుల పాఠశాల్లో ప్రిన్సిపల్ గిరి కుమారి జాతీయ జెండా ఆవిష్కరించారు.

పర్చూరు : స్వాతంత్ర వేడుకల సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జెడ్ పి శాంతి, తహశీల్దారు పి బ్రహ్మయ్య, సిడిపిఒ పి సుభద్ర, ఎంపీపీ మేక ఆనంద్ కుమార్, ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్, ఉపాధ్యక్షులు కోట ప్రసన్న, కో ఆప్షన్ మెంబర్ కాలేశా, ఈఒపీఆర్డి ఎ రామకృష్ణ, ఎంఈఓ వెంకట్రామయ్య, సర్పంచి మల్ల అంజమ్మ, ఎడిఎ మోహనరావు, ఎఎస్ఐ ఎస్ సురేష్‌రెడ్డి, హెచ్‌ఎం కె ఆంజనేయులు, ఉమాదేవి, ఎం సుబ్బారావు, చెరుకూరు సర్పంచ్ పేరం సుబ్బారావు, ఉపాధ్యక్షుడు పాలేరు వీరయ్య, దాసరి రామకృష్ణ, కార్యదర్శి కోసమా సత్యనారాయణ ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు.

చీరాల : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయం, ఆర్‌డిఒ, మున్సిపల్ కార్యాలల్లో ఎంఎల్ఎ మద్దులూరి మాలకొండయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్య నూతన వాహనం ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొడుగుల గంగరాజు, తెలుగుదేశం సీనియర్ నాయకురాలు డాక్టర్ సజ్జా హేమలత, కౌన్సిలర్లు పాల్గొన్నారు. స్థానిక సెంటెన్స్ స్కూలులో ప్రిన్సిపల్ జీనా జేవీఆర్ జెండా ఆవిష్కరించారు. ఈపురుపాలెం విద్యా భారతి స్మార్ట్ స్కూల్ విద్యార్థులు 100 అడుగుల భారీ జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీలో మళ్ళా వాసవిచంద్రిక, ప్రిన్సిపల్ రామ్మోహనరావు, ఎఒ ప్రసాద్ పాల్గొన్నారు.

నగరం : మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు జి నాంచారయ్య జెండా ఆవిష్కరించారు. ఎస్ఐ భార్గవ, మణిక్రరులో బీజేపీ నేత మణిక్రరావు, ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో, ఎంఇఒ విరంజనేయుల వారి కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు.

జెండా ఆవిష్కరిస్తున్న రేపల్లె తహశీల్దారు శ్రీనివాసరావు

జెండా ఆవిష్కరిస్తునన పర్చూరు జడ్జి పి శాంతి

నగరం తహసిల్దార్ కృష్ణ కాంత్ పతాక ఆవిష్కరణ

అసమానతలు లేని స్వాతంత్ర్యం కావాలి

సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంపిపి నాగబోయిన రంగారావు

ప్రజాశక్తి - పంగులూరు

దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది మహానుభావులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలి పెట్టారని, ఆ ఫలితంగా వచ్చిన స్వాతంత్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని సిపిఎం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపిపి నాగబోయిన రంగారావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక పంచాయతీ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమ నాయకులు అసమానతలు లేని స్వాతంత్రం కావాలని, అందరికీ సమాన హక్కులు కలిగే స్వాతంత్రం కావాలని కోరుకున్నారని అన్నారు. అయితే నేడు దేశంలో ఆ పరిస్థితి లేదన్నారు. అవినీతి, నిరుద్యోగం, అసమానతలు, మతోన్మాదం, దేశాన్ని పట్టిపీడిస్తున్నాయని అన్నారు. వీటిపై నేటి యువతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో పేదలు అనేక రకాలుగా కష్టపడుతున్నారని అన్నారు. పేదల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కటం లేదని అన్నారు. ధనిక, పేద తేడా లేకుండా అందరూ సమానంగా బ్రతికిన నాడే స్వాతంత్ర ఫలాలు అందినట్లని అన్నారు. సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ జాతీయ జెండా ఎగరవేశారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి తేళ్ల నాగమ్మ, పిహెచ్‌సి వద్ద డాక్టర్ శివ చెన్నయ్య, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కృష్ణ కుమార్, సబ్‌స్టేషన్ వద్ద జెఇ ఆంజనేయులు, జెడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కొప్పోలు రమాదేవి, తహశీల్దారు నాగరాజరావు, ఎస్‌బిఐ మేనేజర్ శ్రీనివాసరావు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు.

పంగులూరు పంచాయతీ వద్ద స్వాతంత్ర వేడుకల దృశ్యం

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెసర్లంక గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు యన్నం సురేష్‌కు వెయ్యి కేజీల ఘన జీవామృతం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంటి బాలపాప మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతు సాధికార సంస్థ ద్వారా జీరో - బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కమిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమాలను అమలు చేస్తుంది. రైతులు, వినియోగదారుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి బహుళ లక్ష్యాలతో రైతుల సాగు ఖర్చులు తగ్గించేందుకు రైతుల దిగుబడిని మెరుగుపర్చడం, రైతుల నష్టాలు తగ్గించడం లాభదాయకమైన ధరలను పొందడం ద్వారా రైతుల నికర ఆదాయాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. అధిక ధర కలిగిన కృత్రిమ ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు ఉపయోగించ కుండా ప్రకృతికి అనుగుణంగా గోమూత్రం, గో పేడ, వేప ఆకులు, స్థానిక వనరులతో ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం తయారు చేసుకుని ఉపయోగించడానికి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. దీని వలన మానవ ఆరోగ్యమే కాక నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని అన్నారు. ఐసిఆర్‌పి చందోలు సుశీల ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న కాకర తోట, కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎల్‌టు సునీత, ఐసిఆర్‌పిఎస్ చందోలు సుశీల, రేవతి, ప్రసన్న పాల్గొన్నారు.

ఘన జీవామృతం తయారు చేస్తున్న సిబ్బంది

వాడవాడలా మువ్వన్నెల పతాక రెపరెపలు

అద్దంకిలో జెండా ఎగురవేస్తున్న తహశీల్దారు

వేమూరులో విద్యార్థులతో ఎంఎల్ఎ నక్క ఆనందబాబు

తోకలవానిపాలెంలో జెండాను ఎగరవేసిన టి కృష్ణమోహన్

ప్రజాశక్తి - అద్దంకి

మహనీయుల త్యాగఫలాలను ప్రజలు గుర్తుంచుకోవాలని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్, తహశీల్దారు కార్యాలయం, పురపాలక సంఘం, పోలీస్ స్టేషన్, పిహెచ్‌సి, విద్యాలయాలు, కోర్టు సముదాయాల ఆవరణలో ఆయా శాఖల అధికారులతో పాటు న్యాయమూర్తులు జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులతో గ్రంథపాలకుడు సుగుణరావు జాతీయ జెండా ఎగుర వేశారు. వేడుకల్లో విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు.

యద్దనపూడి : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు కె రవికుమార్ జెండా ఆవిష్కరించారు. ఎంపిడిఒ కృష్ణ కుమారి, సిహెచ్ఒ ప్రసాద్, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు జెండా ఆవిష్కరించారు.

వేమూరు : స్థానిక తహశీల్దారు కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఆనందబాబు చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా స్థానిక శ్రీ కృష్ణ చైతన్య పబ్లిక్ స్కూల్ నందు ఎఎంసి మాజీ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయ బాబు జెండా ఎగురవేశారు. ఎంఎల్‌ఎతో పాటు జనసేన ఇన్‌ఛార్జి ఊస రాజేష్, తహశీల్దారు సుశీల, ఎంపిడిఒ శేషగిరిరావు, పిఒపిఆర్డి శేఖర్‌బాబు పాల్గొన్నారు.

కొల్లూరు : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని తోకలవానిపాలెం పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జాతీయ జెండాను సర్పంచ్ టీ కృష్ణమోహన్ ఆవిష్కరించారు. పారిశుద్ధ్య కార్మికులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సాయి ప్రభు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఎఎంసి మాజీ ఛైర్మన్, టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ జెండా ఎగురవేశారు.

భట్టిప్రోలు స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

భట్టిప్రోలు : స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డివి లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయ్ భాస్కర్, ఎంపిడిఒ గుమ్మా చంద్రశేఖర్, ఎఒ జలజ, పిఒపిఆర్డి ఊహరాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. జాతీయ జండాలను చేతభూని ర్యాలీ నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయంలో ఆర్ఐ శివరామకృష్ణ, విఆర్ఒలు, పోలీస్ స్టేషన్లో రైటర్ సైకం నాగరాజు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి ధారా రవి కిరణ్మయి, కార్యదర్శి కోట శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. వెల్లటూరు జెడ్పి పాఠశాల్లో పలువురు నాయకులను సత్కరించారు. ఐలవరం జెడ్పి పాఠశాల్లో విద్యార్థులు అమెరికాలోని ఆంగ్ల ఉపాధ్యాయులతో స్కైప్ ద్వారా సంభాషిస్తూ దేశ సంస్కృతి, సాంప్రదాయాలను వివరించారు. అన్ని రకాల నృత్య ప్రదర్శనలతో అమెరికా ఉపాధ్యాయులచే శుభాకాంక్షలు పొందారు. హెచ్‌ఎం మాచర్ల మోహనరావు, ఆంగ్ల ఉపాధ్యాయులు పచ్చారు హరికృష్ణ పాల్గొన్నారు. పెసర్లంక, సూరేపల్లి, పల్లెకోన జెడ్పి ఉన్నత పాఠశాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

చెరుకుపల్లి : స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక తహశీల్దారు పద్మావతి, ఎస్ఐ అనిల్ కుమార్, ఎంఈఒలు పులి లాజర్, టి నవీన్ కుమార్, ఎంపిడిఒ, సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగరవేశారు. పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు, ఎంపిటిసీలు వేడుకలు నిర్వహించారు.

సంతమాగులూరు : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎస్ఐ పి సురేష్, తహశీల్దారు కె రవిబాబు, ఎంపిపి వై ఎలమంద, ఎంఈఒ వి కోటేశ్వరరావు, ఎంపిడిఒ జి లక్ష్మీదేవి, పంచాయతీ రాజ్ అధికారులు, విఆర్ఒలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

నగరం : స్థానిక పాస్‌పోర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఇఒ వీరాంజనేయరావు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన దేశభక్తులను కొనియాడారు. కార్యక్రమంలో ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ యోనా బాబు, హెచ్‌ఎం నాగరాజు, పిఈటి దయాకర్ పాల్గొన్నారు.

యద్దనపూడిలో తహశీల్దారు రవికుమార్

చెరుకుపల్లిలో ఆవిష్కరణ చేస్తున్న ఎస్ఐ అనిల్ కుమార్

సంతమాగులూరులో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

కిడ్నీ వ్యాధిగ్రస్తునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కాలేషా సిపాయి మౌలాలికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన కాలేషా గారి సైదా చాంద్ బి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు షేక్ మొహిద్దీన్ భాష చేతుల మీదుగా రు.6వేల నగదు సహాయం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మొహిద్దీన్ భాష మాట్లాడుతూ సిపాయి మౌలాలి అనే యువకుడికి రెండు కిడ్నీలు పాడై డయాలసిస్ చేసుకుంటున్నారని అన్నారు. కుటుంబం గడవక ఇబ్బందులకు గురై భార్యా పిల్లలను పోషించుకోలేని దీనావస్థలో ఉన్నాడని అన్నారు. మౌలాలి పరిస్థితి గమనించిన ట్రస్టు డైరెక్టర్ డాక్టర్ ఎక్స్ రే లేబరేటరీ కాలేషా గారి మహమ్మద్ షఫి ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. గత నాలుగేళ్లుగా ట్రస్ట్ ద్వారా సేవలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఆగస్టు 15, జనవరి 26న షుగర్, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. డాక్టర్ షఫీ సమాజ సేవలో భాగస్వామ్యం అవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ఖాదర్ భాష, కాలేషా, కాసింసైదా పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న జనసేన నాయకులు

జనసేన ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - పర్చూరు

పేదలకు అన్నదానం చేసి అన్నపూర్ణగా జనహృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న డొక్కా సీతమ్మ మహోన్నత వ్యక్తి, శక్తి అని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఆమంచి స్వాములు కొనియాడారు. ఆమె పేరుతో నిర్వహిస్తున్న అన్నదానం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బుధవారం డొక్కా సీతమ్మ పేరుతో అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. డొక్కా సీతమ్మ అన్నదానంకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు. స్థానిక జనసేన నాయకులు మన్నెం శ్రీకాంత్ సౌజన్యంతో డొక్కా సీతమ్మ అన్నదానంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ మాట్లాడారు. జెండా పండుగకు ప్రతి పంచాయితీకి రూ.10వేల నుంచి రూ.25వేల వరకు ఇవ్వటం శుభ పరిణామమన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కటారి సురేంద్రబాబు, తోట మణికుమార్, రంగిశెట్టి ఆంజనేయులు, కారంపూడి సందీప్ తేజ, తులసి సుధీర్, కంద సురేంద్ర, డి రమేష్, ఎస్ కుమార్, ఎ సతీష్, కన్నా రజిని, సిహెచ్ చిరంజీవి, ఎం శ్రీనివాసరావు, ఇంతియాజ్, ఎన్ ప్రవీణ్, పి బాలాజీ, డి మార్కండేయులు, కె వీరేంద్ర, ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని అడుసుమల్లి శబరి గిరిజన వృద్ధుల ఆశ్రమంలో బోడవాడకు చెందిన పి సాంబయ్య 25మంది వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాకులు, వృద్ధులు సాంబయ్యను అభినందించారు.

మొక్కలు నాటిన అధికారులు

ప్రజాశక్తి - మేదరమెట్ల

మొక్కలు నాటుతున్న ఎంపిపి, నాయకులు

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని కొరిశపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట జెండాను ఎగురవేసి అనంతరం మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్లలో జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపిపి సాదినేని ప్రసన్నకుమారి, ఎంపిడిఒ సురేష్ బాబు, జెడ్పిటిసి తుళ్లూరి వెంకటరమణ, టిడిపి మండల అధ్యక్షులు జాగర్లమూడి జయకృష్ణ, సాదినేని మస్తాన్‌రావు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ యువకులు

ప్రజాశక్తి - అద్దంకి

ప్రమాదంలో గాయపడిన యువకులు

అతివేగంతో కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన ఘటన గురువారం జరిగింది. అద్దంకి - తిమ్మాయపాలెం రోడ్డులోని గుండ్లకమ్మ బ్రిడ్జి సమీపంలో తిమ్మాయపాలెం గ్రామంలోకి వెళ్లే డొంక రోడ్డుకు ఎదురుగా జరిగిన ప్రమాదంలో తాళ్లూరు శివరాంపురం, కొత్తపాలెం గ్రామాలకు చెందిన యువకులు తూమాటి మణికంఠ, తోట వెంకటరెడ్డి ఇరువురు కలిసి ద్విచక్ర వాహనంపై అద్దంకి వచ్చి వ్యక్తిగత పనులు ముగించుకొని సొంత గ్రామాలకు వెళ్తున్న సమయంలో ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు బంధువులకు సమాచారం అందించడంతో ప్రైవేటు వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు

విద్యార్థుల్లో ఉద్యమ స్ఫూర్తి అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

విద్యార్థులు స్వాతంత్ర్య ఉద్యమంలో త్యాగధనుల స్ఫూర్తితో దేశ సమైక్యత కోసం పాటుపడాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ సాంస్కృతి కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కృషి ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. దానిని ఐక్యంగా అందరూ కాపాడుకోవాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను విద్యార్థులు, యువత గమనించాలని చెప్పారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వినయ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, సిఐటియు పట్టణ అధ్యక్షులు ఓ లక్ష్మణ, ప్రసాద్, సుబ్బారావు, కోటిలింగాచారి పాల్గొన్నారు.

368 మంది అధికారులకు ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగస్తులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మొత్తం 368 మందికి ప్రశంసాపత్రాలను మంత్రి బాలవీరాంజనేయస్వామి అందజేశారు. జిల్లా అధికారులు 21 మందికి ప్రశంసాపత్రాలు దక్కాయి. వీరిలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.వసుంధర, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కె.బేబీరాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ఉదయ్ భాస్కర్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎం.వెంకట సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ షేక్ మర్ధన్ ఆలీ, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై.గోపీచంద్, ప్రాజెక్ట్స్ ఎస్ఇ ఎస్.అబుదాలీం, ఐసిడిఎస్ పీడీ కె.మాధురి, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ ఎంవి లోకేశ్వరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఏ.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి బి.జగన్నాధరావు, సిపిఒ డి.వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.భరద్వాజ్, జిల్లా పంచాయతీ అధికారి టి.ఉషారాణి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.లక్ష్మానాయక్, పశు సంవర్ధక శాఖ డిడి బి.రవి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్ ప్రశంసాపత్రాలు అందుకున్నారు. పోలీసు శాఖకు సంబంధించి ముగ్గురికి ఉత్తమ సేవా పతకాన్ని, నలుగురికి పోలీసు సేవా పతాకాన్ని, 24 మందికి డిజిపి ప్రశంసా పత్రాలను మంత్రి డిబివి స్వామి అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంత్రి స్వామి ద్వారా ప్రశంసాపత్రం అందుకుంటున్న అధికారులు

జడ్పీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాపరిషత్ కార్యాలయంలో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు జడ్పీ ఛైర్‌పర్సన్ పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

జెండాను ఆవిష్కరిస్తున్న వెంకాయమ్మ

ఉత్తమ అధికారులకు 'ప్రశంస'

మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద్వారా జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి జి ఆంజనేయులు, డిఎస్‌వో విబి విలియమ్స్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎమ్ హనుమంతరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి పి సురేష్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారిణి పి జెన్నమ్మ, గనులు, భూగర్భశాఖ జిల్లా అధికారి ఆర్ రాజేష్ కుమార్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారిణి జె రాజ దెబోరా, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కె రమేష్ బాబు, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి ఎస్ విజయమ్మ, కలెక్టర్ సిసి వెంకట్, డిఆర్‌వో సిసి కె జగదీష్ చంద్రబోస్ ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా